06ATP27_06ATP27.qxd 15-10-2025 PM 10:42 Page 1



## వక్క రైతులకు వక్కల వ్యాపారి కుచ్చుటోపి!

### పోలీసులను ఆశ్రయిస్తున్న బాధిత రైతులు!

అమరాపురం అక్టోబర్ 15 ప్రభాతవార్త

అమరాపురం మండలంలోని వక్క రైతుల నుండి వక్కలను కొనుగోలు రైతులకు డబ్బులు చెల్లించకుండా కుచ్చుటోపి పెట్టిన సంఘటన మండలంలో చోటు చేసుకున్నట్లు, దీనిపై బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐకి విన్నవించినట్లు సమాచారం. అదేవిధంగా సమీప కర్ణాటక ప్రాంతం అరసికెరె పోలీస్ స్టేషన్లో కూడా ఆ ప్రాంత బాధిత రైతులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అమలాపురం మండలం ఉదుగూరు గ్రామానికి చెందిన వ్యక్తి వక్కల వ్యాపారం చేస్తూ మండలంలోని వలస తమ్మడేపల్లి, గౌడనకుంట తదితర అనేక ప్రాంతాల ఒక్క రైతులకు లక్షలాది రూపాయలు చెల్లించకుండా కుచ్చుటోపి పెట్టిన సంఘటన చోటుచేసుకున్నట్లు మండలంలో చర్చ కొనసాగుతున్నది .మడకశిర నియోజకవర్గంలో అత్యధికంగా వక్క తోటలు కలిగిన ప్రాంతంగా అమరాపురం మండలం ప్రసిద్ధిగాంచింది. వక్క తోటలు కలిగిన రైతులు ఎంతో వ్యయ ప్రయాసంతో కష్టార్జితంగా వక్కల చెట్ల నుండి కోత కోసి నూర్పిడి చేసిన వక్కలను కర్ణాటక ప్రాంతంలో ఉన్న మార్కెట్ కు తరలించడం కష్టతరంగా మారి ఈ ప్రాంతంలో కొనుగోలు చేసే వక్క వ్యాపారులకు అమ్మడంజరుగుతున్నది. గతంలో కర్ణాటక ప్రాంతానికి చెందిన వక్కల వ్యాపారి ఇలానే మోసం చేసి ఉడాయించిన పరిస్థితులు గతంలో నెలకొన్నాయి. ఈ ప్రాంతానికి చెందిన వ్యాపారి కాబట్టి రైతులు ఆశతో వక్కలు అమ్మితే ఒక్కసారిగా అతను ఉడయించడంతో రైతుల పాలిట శాపంగా మారింది. ఎంతోవ్యప్రాయాసంతో కష్టార్జితంతో రైతులు పండిన వక్కల పంట ద్వారా తమ కుటుంబాలను పోషించుకుంటున్న రైతులకు ఇలాంటి సంఘటన ద్వారా తీవ్ర నష్టం జరుగుతున్నది. పోలీస్ స్టేషన్ను ఆశ్రయించుటకు గాని కూడా కొందరు రైతులు జంకుతున్నట్లు సమాచారం. దీనిపై పోలీస్ అధికారులు దృష్టి సారించి వక్కరైతులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "ఓట్ చోర్ గద్దిచోడ్"

### సంతకాల సేకరణ చేపట్టిన జిల్లా కార్మిక ఉద్యోగ సంఘం అధ్యక్షుడు కాటమయ్య

తాడిమర్రి అక్టోబర్ 15 (ప్రభాతవార్త)



ఓట్ చోర్ పై సంతకాల సేకరిస్తున్న కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కాటమయ్య

"సేవ్ డెమోక్రసీ సేవ్ ఇండియా" నినాదంతో ఓట్ చోర్ పై బుధవారం మండల కేంద్రంలో శ్రీ సత్యసాయి జిల్లా కార్మిక ఉద్యోగ సంఘం అధ్యక్షులు బ్యాళ్ల కాటమయ్య ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ఓట్ చోర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ప్రతిపక్షనేతగా ఉన్న రాహుల్ గాంధీ మరియు రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎండి ఇమామ్ ల పిలుపుమేరకు "ఓట్ చోర్"గద్ది చోడ్"కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలుఎన్డీఏ ప్రభుత్వం వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ఓటు హక్కును అక్రమ మార్గాలలో దుర్వినియోగం చేస్తున్నారని ఇప్పటికైనా మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, యువకులు ముందుకు వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాడిమర్రి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల యూనియన్ కార్యదర్శిని విధుల్లోకి చేర్చుకోవాలి

### హిందూపురం డివిజన్ గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరసన



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

అమరాపురం అక్టోబర్ 15 ప్రభాతవార్త

గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ఎస్ మహా దేవయ్యను తక్షణం కేంద్ర ప్రభుత్వం విధుల్లోకి తీసుకోవాలని హిందూపురం డివిజన్ గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎం . రామాంజనేయుల నాయక్. కోశాధికారి నాచేపల్లిహరి, యూనియన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిడిఎస్ ఉద్యోగులు తాడిమర్రి రామ్మోహన్ రెడ్డి, మణుగూరు కొల్లప్ప, నరసింహులు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హరినాథ్ తదితరులుడిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా హిందూపురం హెడ్పోస్టఆఫీస్ముందు జరిగిననిరసన కార్యక్రమంలో మడకశిర డివిజన్తో పాటు హిందూపూర్ డివిజన్ పరిధిలోని జిడిఎస్ ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు. 2023లో జిడిఎస్ ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నాడని నేపథ్యంలోకేంద్ర ప్రభుత్వం మహాదేవయ్య పై కక్షపూరితంగా వ్యవహరించి విధుల నుంచి తొలగించడం దారుణమన్నారు. కేంద్ర కార్మికుల హక్కుల కొరకు పోరాడుతున్న జిడిఎస్ ఉద్యోగుల నాయకులపై కక్ష సాధింపు చర్యలనుఆపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయడం ద్వారానే ఇతన్ని విధుల నుండి తొలగించారని తక్షణం ప్రభుత్వం విధులకు తీసుకోవాలని ,లేనిచో న్యాయపరంగా న్యాయం కోసం పోరాడుతామనిపత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రభుత్వం జిడిఎస్ ఉద్యోగుల పట్ల చిన్నచూపు చూస్తున్నట్లు యూనియన్ నాయకులు ఆరోపించారు. న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాల్ని ఉదృతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కల్లుమర్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## "రచ్చబండ" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

తాడిమర్రి అక్టోబర్ 15 (ప్రభాతవార్త)



సమావేశంలో మాట్లాడుతున్న తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నేడు(గురువారం) మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రచ్చబండ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసి పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు. పేద విద్యార్థులకు అన్యాయం జరిగే ఇటువంటి చర్యలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకునే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు "రచ్చబండ" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని అన్నారు. కావునఈ కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ విభాగాల సభ్యులు మధ్యాహ్నం 3 గంటలకు తాడిమర్రి కి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## విశాఖకు గూగుల్ రాకతో నిరుద్యోగ యువత నుదిటి రాతలు మారనుంది.

మడకశిర టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త.



ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి ఫైల్ ఫోటో.

గూగుల్ రాకతో విశాఖపట్నం పూర్తిగా అభివృద్ధి చెందుతుందని లక్షలాది మంది ఉద్యోగం, ఉపాధి అవకాశాలు వస్తాయని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండమల తిప్పేస్వామి సంతోష వ్యక్తం చేశారు. బుధవారం ఏ వన్,డేటా సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ మంగళవారం ఒప్పందం చేసుకోవడంపై హర్ష వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ: గూగుల్ విశాఖకు రావడం వల్ల 1.88 లక్షల మందికి దశలవారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అంత పెద్ద సంస్థను విశాఖపట్నానికి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రులు నారా లోకేష్ బాబు లకు మడకశిర ప్రజల తరపున ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు కృతజ్ఞతలు అభినందన తెలిపారు.

## వజ్రకరూరులో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

వజ్రకరూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త



వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వక్తలు ప్రసంగిస్తూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్టతను ఇనుమడింపజేసి భారత రక్షణ రంగ బలోపేతానికి కృషిచేసిన ఆధునిక పితామహుడు, అపర మేధావి, నిరాడంబరుడు, ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. విద్యార్థులు విజ్ఞానము సంపాదించడం అది కూడా సక్రమ మార్గంలో ఉండడం, కృషి, పట్టుదల, క్రమశిక్షణ మున్నగునవి విద్యార్థికి ఉండాల్సిన లక్షణాలు పెద్దలపట్ల గౌరవం సమాజం పట్ల అవగాహన విద్యార్థికి అదనపు లక్షణాలు తాను అర్జించిన విద్యను సక్రమ మార్గము లో వినియోగిస్తూ విద్యార్జనకు అంతం లేనన్నది గ్రహించిన నాడే నిజమైన విద్యార్థి. అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 తిమ్మప్ప, ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత మల్లికార్జున, రంగస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పందికుంటలో వేరుశనగ పంటలో పంట కోత ప్రయోగాలు

వజ్రకరూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త



పంట కోత ప్రయోగాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ

వజ్రకరూరు మండలంలోని పందికుంట గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారిని ఉమా మహేశ్వరం ఆధ్వర్యంలో వేరుశనగ పంటలో పంట కోత ప్రయోగాలను బుధవారం నిర్వహించారు. రెండు పొలాలలో ఈ ప్రయోగాల నిర్వహించగా సాధారణ దిగుబడి కంటే తక్కువగా దిగుబడి వచ్చిందన్నారు. పంట కోత ప్రయోగాల నివేదికల ఆధారంగానే ప్రభుత్వం రైతులకు పెట్టుబడి రైతులు భీమాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రయోగాల నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మధుకర్ ఏఈఓ జ్యోష్ణ ఎంపీఈవోలు సుజాత, మోహన్ నాయక్లు పాల్గొన్నారు.

## కూతురిని కాలేజ్కు వదిలి వస్తు రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి..

-హైవేలో కొడగారుగుట్ట సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు డి ఒకరు మృతి.ఒకరి పరిస్థితి ఆందోళనకరం-108 సిబ్బందితో వాగ్వివాదానికి దిగిన బాధితులు కుటుంబ సభ్యులు

మడకశిర టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త.



మృతి చెందిన సిద్ధప్ప

సిరా నేషనల్ హైవే కొడగారుగుట్ట సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందారు ఒకరి పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. మడకశి ర మండల పరిధిలోని గోవిందపురం డి,గొల్లహట్టి చెందిన సిద్ధప్ప మొదటి సంవత్సరం చదువుతున్న తన కుమార్తె సింధును అగలి లోనిఆదర్శ కళాశాలలో వదిలేందుకు తన బావ దేవరాజును వెంట తీసుకొని ఆగిలికి వెళ్లి కుమార్తెను హాస్టల్లో వదిలి తిరిగి తన స్వగ్రామానికి వస్తూ ఉండగా కొడగారుల గుట్ట సమీపంలోఎదురుగా వచ్చిన ద్విచక్రవాహం ను తప్పించబోయి ప్రమాదానికి గురయ్యారు. సిద్ధప్ప(40) మృతి చెందాడు. సిద్ధప్పకు ఇద్దరు,కూతుర్లు ఒక కుమారుడు ఉన్నట్లుతెలిసింది దేవరాజ్ కు తలకు బలమైన దెబ్బలు తగిలాయి హైవే నుండి అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిగా స్పందించి మడకశిర ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అప్పటికే సిద్ధప్ప చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. దేవరాజు ను మెరుగైన చికిత్స కోసం హిందూపురానికి తీసుకెళ్లాలని డ్యూటీ డాక్టర్ రెఫర్ చేశారు. అయితే 108 ఈఎంటి, రాజ్ కుమార్ గంటపాటు అయిన హిందూపురం తీసుకెళ్లేందుకు పై అధికారుల అనుమతి కోసం నిరీక్షణ చేయడంతో దేవరాజ్ కుటుంబ సభ్యులు వాగ్వాదానికి దిగారు దేవరాజుకు చెవిలో నుండి రక్తస్రావం ఎక్కువ రావడంతో తలకు బలమైన దెబ్బలు తగిలించడంతో మెరుగైన చికిత్స కోసం హిందూపురం కి తరలి వెళ్లాలని వైద్యాధికారులు సూచించిన 108 వారు జాప్యం చేయడంతో కుటుంబ సభ్యులు సిబ్బందితో ఘర్షణకు దిగారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి రోగులను తీసుకెళ్లాలంటే పై అధికారుల అనుమతి తప్పనిసరి అని అంబులెన్స్ వాహనదారులు పేర్కొంటున్నారు.

## ఉచిత శిక్షణ, ఉపాధి కల్పనకు దరఖాస్తు చేసుకోండి

రామగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని రామగిరిలో గల స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలో నిరుద్యోగ యువతీయువకులకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణతోపాటు ఉపాధి కోసం ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని కాలేజ్ మేనేజర్ నాగేంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీయువకులకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. 18 సంవత్సరాల నుంచి 29 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలన్నారు. శిక్షణ కాలం నాలుగు నెలలు ఉంటుందని ఈ శిక్షణ క ఆలం అంతా ఉచిత భోజనం, హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఐటిఐ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు అర్హులన్నారు. శిక్షణలో 5 జీ నెట్ వర్క్, కంప్యూటర్ సాఫ్ట్ వేర్, ఎంఎస్ ఆఫీసు, స్పోకెన్ ఇంగ్లీష్, బ్రాండ్ బ్యాండు కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.

## సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి

-సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి డిమాండ్

-ఆమిద్యాల గ్రామంవద్ద పరికరాలను పరిశీలించిన సీపీఐ నాయకులు



సామూహిక బిందు సేద్యం పరికరాలను పరిశీలిస్తున్న సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి తదితరులు

ఉరవకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో 842 కోట్ల అంచనా వ్యయంతో 22 గ్రామాల్లోని 50వేల ఎకరాలను సస్యశామలం చేయడానికి చేపట్టిన సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి కరువు రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, పి.రాజారెట్టి, జిల్లా కార్యదరి ్శవర్గ సభ్యుడు బి.కేశవరెడ్డితో కలిసి ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో నిల్వవుంచిన సామూహిక బిందు సేద్యం పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదరి ్శ పి.నారాయణస్వామి మాట్లాడుతూ 2017లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రారంభించి 50శాతం పనులు కూడా పూర్తి చేసిందని అయితే 2019లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా గాలికి వదిలేసిందన్నారు. సాగునీటిని అందించే ఈ ప్రాజెక్టు పూర్తి అయితే తమ కష్టాలు తీరుతాయని ఎంతో ఆశపడిన ఉరవకొండ నియోజకవర్గంలోని రైతులకు నిరాశే మిగిలిందన్నారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టు పూర్తి అయితే దుర్భిక్ష పరిస్థితుల నుండి రైతులు గట్టెక్కుతారన్నారు. జీడిపల్లి, పీఏబీఆర్, ఎంపీఆర్ జలాశయాల ద్వారా 1.67 టీఎంసీల హంద్రీనీవా జలాలను ఎత్తిపోసి ఈ ప్రాజెక్టు యొక్క లక్ష్యాన్ని ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయాలని కోరారు. ఉరవకొండ మండలంలో 25,714 ఎకరాలు పీఏబీఆర్ ద్వారా కూడేరు మండలంలో 12,185 ఎకరాలు జీడిపల్లి జలాశయం ద్వారా, బెలుగుప్ప మండలంలో 12,605 ఎకరాలకు నీటిని అందించే ఈ బృహత్తర ప్రాజెక్టు పెండింగ్ పనులు వేగవంతంచేసి రైతుల కలను సాకారం చేయాలన్నారు. డిస్ట్రిబూటరీ పనులు పూర్తి కాకపోవడంవల్ల హంద్రీనీవా కాలువ నీరు రైతుల కళ్లముందరే పారుతున్నప్పటికీ ఒక్క ఎకరాకు కూడా నీటిని వినియోగించుకోలేక రైతులు మదన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించే సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టు పూర్తిఅయితే ఏడాదికి 3పంటలు పండించుకోవచ్చని రైతులు ఎంతో ఆశతో ఉన్నారని రాష్ట్రఆర్థికమంత్రి పయ్యావులకేశవ్ తనసొంత నియోజకవర్గంలోని ప్రాజెక్టుకనుక ప్రత్యేకదృష్టి సారించాలన్నారు.కోట్లాది రూపాయలు విలువచేసే బిందు సేద్యం పరికరాలు పూర్తిస్థాయిలో సద్వినియోగం అయ్యేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున, స్థానిక నాయకులు ఉన్నారు.

## తాడిపత్రి వెజిటేబుల్ మార్కెట్ను సందర్శించిన పంచాయతీ కార్యదర్శి

-ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో మార్కెట్ ఏర్పాటుపై అధ్యయనం



తాడిపత్రిలోని వెజిటేబుల్ మార్కెట్వద్ద మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్సాహెబ్

ఉరవకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెజిటేబుల్ మార్కెట్ను బుధవారం ఉరవకొండ మేజర్ గ్రామ



మార్కెట్లో స్టాళ్లను పరిశీలిస్తున్న కార్యదర్శి ఎ.గౌస్సాహెబ్ సిబ్బంది

పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్సాహెబ్ సందర్శించారు. ఉరవకొండ లో ప్రత్యేకంగా వెజి టేబుల్ మార్కెట్ను ఏర్పాటు చేయనున్న క్రమంలో అక్కడి వెజి టేబుల్ మారె ్కట్ను సందర్శించి అవగాహన చేసుకోవాలని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు మార్కెట్ను సందర్శించడం జరిగిందని కార్యదర్శి ఎ.గౌస్సాహెబ్ తెలిపారు. కూరగాయల మార్కెట్ను ఎలా నిర్మించారు, ఎన్ని స్టాళ్లను ఏర్పాటు చేశారు, పన్నుల వసూళ్లు ఎలా జరుగుతున్నాయి, ఎంత మంది జీవనోపాధి లభిస్తోంది అన్న విషయాలపై ఆరా తీసినట్లు ఆయన వివరించా రు. ఆయన వెంట పంచాయతీ సర్వేయర్ ఆర్.వి.సాగర్, మేస్త్రీ మహేష్ ఉన్నారు.

## విశాఖలో గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్

### ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధికి ఇది కొత్త దిశ : చైర్మన్ లక్ష్మీనారాయణ

మడకశిర అక్టోబర్ 15 ప్రభాతవార్త:




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ బుధవారం విలేకరు లసమావేశం లో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ సంస్థ రాకతో రాష్ట్రం ప్రపంచంలో సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆయన తెలియజేశారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద ఏఐ హబ్ను గూగుల్ క్లౌడ్ సంస్థ మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్తో రాష్ట్రానికి విస్తృతమైన పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు లభిస్తామని అని పేర్కొన్నారు. అలాగే యువతకు ఉపాధి, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రివర్యులు, నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. వారిద్దరి కృషితోనే గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి, అని అన్నారు. హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ సంస్థ స్థాపన తర్వాత ఆ నగరం ఎంత వేగంగా అభివృద్ధి చెందిందో, అలానే గూగుల్ సంస్థ విశాఖపట్నంలోకి రావడంతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని లక్ష్మీనారాయణ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా డేటా సెంటర్లు, సాంకేతిక మౌలిక వసతుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా 15 బిలియన్ డాలర్ల ఎఫ్డీఐని ఆంధ్రప్రదేశ్ సాధించడం గర్వకారణమని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశగా మారుతుందని చైర్మన్ లక్ష్మీనారాయణ తెలియచేశారు.

## జీఎస్టీ ఆదాపై...ఇంటింటికి వెళదాం...ఊరందరికీ చెబుదాం

-పల్లెల్లో ప్రచారంపై...పార్టీ శ్రేణులకు మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి దిశా నిర్దేశం



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్

గోరంట్ల, అక్టోబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ లాభాలపై ప్రజలకు వివరించే కార్యక్రమాల గురించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని క్లస్టర్ ఇన్చార్జ్లు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు ఊరూరా, ఇంటింటా డోర్ టు డోర్ క్యాంపింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జిఎస్టి తగ్గింపు వల్ల ప్రజలకు కలిగే లాభాలను గురించి వివరించాలని ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హస్తకళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, గోపాల్రెడ్డి, శంకర్రెడ్డి, రవిమోహన్, పాయాల రమణ, మాజీ సర్పంచు నరేష్, మరెడ్డిపల్లి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోటను పర్యాటకపరంగా అభివృద్ధి చేయాలి



జిల్లా కలెక్టర్ను సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

చారిత్రక నేపథ్యం కలిగి, శతాబ్దాల నుండి ఎన్నో రాజవంశాల పరిపాలనను చవిచూసిన గుత్తి కోటను పర్యాటక పరంగా అభివృద్ధి చేయాలని గుత్తి కోట సంరక్షణ సమితి జిల్లా కలెక్టర్ ఆనంద్ను కోరారు. జిల్లా కేంద్రంలో ఆయనను సమితి అధ్యక్షుడు విజయభాస్కర్చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కోటను పరిశీలించాలని వారు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు సాధుశేఖర్, సీనియర్ సిటిజన్ సూర్యనారాయణరెడ్డి, బాబాసాహెబ్, సోషల్ మీడియా కన్వీనర్ శివ, వీరేష్, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా టిడిపి జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

గుత్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



కేకును కట్ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో బుధవారం టిడిపి జిల్లా అధ్యక్షుడు, కార్మిక సంక్షేమ సంఘం బోర్డు చైర్మన్ వెంకట శివుడుయాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాగుత్తి, గుంతకల్లు, పామిడి మండలాల టిడిపి కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పెన్నులు, నోటు పుస్తకాలను బహుకరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. తదుపరి కొత్తూరులో ఉన్న స్వీట్ సేవియర్ మెమోరియల్ అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో టిడిపి కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలి

-వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునిస్వామి



మాట్లాడుతున్న మునిస్వామి

గుంతకల్లు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునిస్వామి అన్నారు. బుధవారం ధోనిముక్కల రోడ్డులోని వడ్డెర కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ రేనాటి వీరుడు వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు ఈ ఏడాదిలేనే పూర్తి చేయాలని సంకల్పించామన్నారు. ఎమ్మెల్యే చొరవ చూపి అన్ని రకాలుగా సహకరించాలని కోరారు. అలాగే అసంపూర్తిగా మిగిలిపోయిన కళ్యాణ మండపాన్ని పూర్తి చేయడానికి కావాల్సిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం వడ్డెరులు అధిక శాతం తెలుగుదేశం పార్టీకే మద్దతుగా నిలవడం జరిగిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కోరనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసిసిఐ రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీదేవి, నాయకులు అమ్మ తిరుపతయ్య, చిరంజీవి, ఆత్మ కమిటీ చైర్మన్ ఆనంద్బాబు, వడ్డే సుదర్శన్బాబు, నాయకులు రాము, మనోజ్, పామిడి బిజెపి నాయకుడు మనోజ్కుమార్, గుత్తి మండల నాయకులు చిరంజీవి, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రచార కార్యదర్శి మక్కల సుధాకర్, గుంతకల్లు మండల నాయకులు చంద్రశేఖర్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ, ఉపాధి కల్పనకు దరఖాస్తు చేసుకోండి

రామగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని రామగిరిలో గల స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలో నిరుద్యోగ యువతీయువకులకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణతోపాటు ఉపాధి కోసం ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని కాలేజ్ మేనేజర్ నాగేంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీయువకులకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. 18 సంవత్సరాల నుంచి 29 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలన్నారు. శిక్షణ కాలం నాలుగు నెలలు ఉంటుందని ఈ శిక్షణ క ఆలం అంతా ఉచిత భోజనం, హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఐటిఐ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు అర్హులన్నారు. శిక్షణలో 5 జీ నెట్ వర్క్, కంప్యూటర్ సాఫ్ట్ వేర్, ఎంఎస్ ఆఫీసు, స్పోకెన్ ఇంగ్లీష్, బ్రాండ్ బ్యాండు కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.

05ATP15_05ATP15.qxd 15-10-2025 PM 10:56 Page 1



## ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో హంద్రీనీవా, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి మండలానికి తాగు, సాగునీరు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని గాండ్ల పెంట మండలానికి కృష్ణ జలాలు తీసుకెళ్లే విషయంపై అధికారులు చర్చించారు. నియోజకవర్గంలో అన్ని చెరువులకు హంద్రీనీవా జలాలు నింపే విధంగా రైతాంగానికి ఉపయోగపడేలాల చూడాలని అధికారులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పాఠశాల కరస్పాండెంట్, సిబ్బంది, విద్యార్థులు

కదిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను పట్టణంలోని శ్రీశాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మోమిస్ సలీమ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏపిజె అబ్దుల్ కలాం చిత్రపటానికి కరస్పాండెంట్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులుల అర్పించారు. ఈ సందర్భంగా సలీమ్‌బాషా మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం ఒక సామాన్య కుటుంబంలో జన్మించారని, ఆయన పూర్తి పేరు ఫకీర్ జైనులుద్దీన్ కలాం అన్నారు. 1931 అక్టోబర్ 15న తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించారన్నారు. చిన్నతనం నుంచి అనేక కష్టాలుపడ్డారని, తల్లిదండ్రులు పడే కష్టాలను చూసి ఏదో ఒకటి చేయాలన్న ఆలోచనతో ఉండేవారన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అమెరికా, రష్యతోపోటీ పడుతున్న సమయంలో తనమేదాశక్తితో, టెక్నాలజీని ఉపయోగించి రాకెట్ తయారీకి ఎంతో కృషి చేసి విజయం సాధించారన్నారు. అతను కృషి పట్టుదలకు భారత్ మిసైల్‌మ్యాన్ ఆఫ్ ఇండియా అనే బిరుదు, 1981లో పద్మభూషణ్, 1990 పద్మ విభూషణ్, ప్రతిష్టాత్మకమైన భారత రత్నలను సాధించారన్నారు. 2002 నుంచి 2007 విరకుభారత రాష్ట్రపతిగా దేశానికి ఎంతో సేవ చేశార న్నారు. కలాం ఆదర్శంగా ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




విద్యుత్ ఉద్యోగులతో కలిసి కరపత్రాలు విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

కదిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

విద్యుత్ ఉద్యోగ, కార్మిక సమస్యలను పరిష్కరించానలి సిఐటియు నాయకులు జగన్‌మోహన్, సాంబశివ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 15 నుంచి జరుగుతున్న సమ్మెలో విద్యుత్ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్, పీస్ రేట్, మీటర్ రీడర్స్ నాన్‌రెగ్యులర్ ఉద్యోగులందరూ పాల్గొని, ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలని కాంట్రాక్టు కార్మికులకు సంస్థలను విలీనం చేసి క్రమ బద్దీకరణ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామ్మోహన్, బాబ్‌జాన్, సుధాకర్‌రెడ్డి, గిరినాయక్, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పుట్లూరులో పోషకాహార మాసోత్సవాలు



మాట్లాడుతున్న ఎంపిడిఓ అలివేలమ్మ

పుట్లూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో బుధవారం పోషకాహార మాసోత్సవాలను పుట్లూరు సెక్టార్‌లోని అంగన్‌వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అనంతరం సిడిపిఓ భారతి మాట్లాడుతూ పోషకాహార మాసోత్సవాల ప్రాముఖ్యత గురించి, సమతుల్య ఆహారం గురించి, 5 ఫుడ్ గ్రూప్స్ గురించి వివరించారు. అనంతరం ఎంపిడిఓ అలివేలమ్మ అంగన్‌వాడి కేంద్రాల సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ శ్రీదేవి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎం.లావణ్య, హౌసింగ్ ఏఇ సంధ్య, ఎస్ఇఆర్‌పి ఏపిఎం వెంకటరామిరెడ్డి, అంగన్‌వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలునికి డెంగ్యూ

- అప్రమత్తమైన అధికారులు



ఇంటి పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపిడిఓ, తదితరులు

పుట్లూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని చింతకుంట గ్రామంలో ఓ బాలునికి డెంగ్యూ జ్వరం సోకింది. దీంతో అధికారులు అప్రమత్తమై గ్రామంలో దోమలు వ్యాప్తి చెందకుండా మురుగునీరు నిల్వ వున్నచోట పేరిత్రిన్, అబేట్ మందును పిచికారి చేశారు. ఇళ్ళవద్ద మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అలివేలమ్మ, మలేరియా సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ బాషా, సెక్రటరీ కృష్ణవేణి, ఎంఎల్‌హెచ్‌పి హరిత, మహిళా పోలీస్ వనిత పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం



పంటకోత ప్రయోగాలపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

అమడగూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

అమడగూరు మండల వ్యవసాయ కార్యాలయంలో పంటకోత ప్రయోగాలపై వ్యవసాయ సహాయకులకు ఉపగణాంకఅధికారి ఆధ్వర్యంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంట కోత ప్రయోగాల యొక్క ప్రాముఖ్యతను వాటి ఆవశ్యకతను, స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం యొక్క వాటాను అంచనా వేయడంలో, విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద గ్రామ యూనిట్‌గా కంది పంట ఎంపిక చేయడం జరిగింది. దీనికి సంబంధించి 10 ఇంటు 10 మీటర్ల విస్తీర్ణంలో ప్రయోగాలు ఏ విధంగా చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలోఉపగణాంక అధికారి శ్రీనివాస్‌నాయక్, మండల వ్యవసాయాధికారి వెంకటరమణాచారి, మండల సహాయ గణాంక అధికారి నరేంద్ర, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కొట్టువారిపల్లిలో డ్రై డే

అమడగూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త



నీటి తొట్టిని శుభ్రం చేస్తున్న దృశ్యం

మండలంలోని కొట్టువారిపల్లి పంచాయతీ సెక్రటరీ సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు తమ గృహాల పరిధిలో పరిశుభ్రత పాటించాలన్నారు. ముఖ్యంగా చిన్నారుల పట్ల ప్రత్యేకంగా శ్రద్ద చూపాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేసి దళిత గిరిజనులను ఆదుకోవాలి

తనకల్లు, అక్టోబర్ 15 ప్రభాతవార్త



చెరుకూరు గంగులయ్య

ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేసి దళిత గిరిజనులను ఆదుకోవాలని ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరు గంగులయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిల్లో చదువుకున్న యువతి, యువకులు ఉద్యోగాలు లేక, పనిచేసు కోవడానికి ఏ పని దొరకక ఇంటిలో తల్లిదండ్రుల బాధచూడలేక బాధపడుతున్నారన్నారు. దీంతో దిక్కుతెలియక చెడు అలవాట్లకు బానిసలవుతున్నారన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కరువు జిల్లా అయిన ఉమ్మడి అనంతపురం జిల్లాపై దృష్టి సారించి ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు మంజూరు చేసి దళితలు, గిరిజనులను ఆదుకోవాలన్నారు.

## టెక్‌లో జిఎస్‌టి 2.0పై అవగాహన

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త



జిఎస్‌టిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జిఎస్‌టి 2.0పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణానికి చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ జె.మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ జిఎస్‌టిని ఏఏ రంగాల్లో తగ్గించారు, వాటి వల్ల విద్యార్థులకు ఏ విధంగా ప్రయోజనం కలుగుతుందన్న దానిపై తల్లిదండ్రులకు వాటి గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి జిఎస్‌టి వలన కలిగే ప్రయోజనాలను తెలపాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి సుబ్బారెడ్డి, డైరెక్టర్ నటరాజేశ్వర్‌రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు కె.నిహారిక, కె. షాలిని, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంసి భానుప్రసాద్, హెచ్‌ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధన్వంతరి జయంతిని విజయవంతం చేద్దాం

-రజక కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్న గారి రామాంజనేయులు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు అమృతమూర్తి ధన్వంతరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని రజక కార్పోరేషన్ డైరెక్టర్ యల్లన్న గారి రామాంజనేయులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి బుధవారం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వతేదీన తిరుపతి గాంధీ భవన్ వద్ద ధన్వంతరి జయంతి "సంజీవని స్వరం" పేరున అంగరంగవైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగనాయకులు, వీవర్ సెల్ జిల్లా కన్వీనర్ నారాయణస్వామి, బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్‌యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివ, సంజీవ, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ఓబిసి మోర్చా పట్టణ కార్యదర్శి మధు, నాయి బ్రాహ్మణ సోదరులు బాలచంద్ర, నాగభూషణ, బాలాజీ, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మైనర్ బాలికలు అదృశ్యం

నల్లచెరువు అక్టోబర్ 15 ప్రభాతవార్త

నల్లచెరువు మండలానికి చెందిన ముగ్గురు మైనర్ బాలికలు మంగళవారం అదృశ్యమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల కేంద్రానికి చెందిన ఒక మైనర్ బాలికతో పాటు ఒక గ్రామానికి చెందిన మరో ఇద్దరు 10వ తరగతి చదువుతున్న బాలికలు రోజులాగే మంగళవారం ఉదయం నుండి పాఠశాలకు వచ్చి ఆ మైనర్ బాలికలు సాయంత్రం తమకు ట్యూషన్ ఉంటుందని ఇంట్లో చెప్పి ఇంటి నుండి బయటకు వచ్చారు. ట్యూషనుకు వెళ్లిన బాలికలు ఎంతసేపటికి తిరిగి ఇంటికి రాలేదని చుట్టుపక్కల్లో వారిని విచారించిన ఆచూకీ తెలియక పోవడంతో మైనర్ బాలికల తల్లిదండ్రులు బుధవారం పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్సై మక్బూల్ బాషా విద్యార్థుల అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు అయితే మైనర్ బాలికల్లో ఆర్టీసీ బస్సులో మొలకలచెరువుకు వెళ్లి అక్కడి నుండి తెలిసిన మిత్రులతో కలిసి అనంతపురంకు వెళ్లినట్లు సమాచారాన్ని గుర్తించిన పోలీసులు మైనర్ బాలికల కోసం అనంతపురానికి వెళ్లి అక్కడ సోదాలు చేసి అదుపులో తీసుకొని తల్లిదండ్రులకు అప్పగించారని తెలిపారు.

## జనసమర్థ్ పోర్టల్‌పై అవగాహన సదస్సు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ పార్థసారథి, అధికారులు

నంబులపూలకుంట, అక్టోబర్ 15 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు సత్య సాయి జిల్లా లీడ్ డిస్టిక్ మేనేజర్ రమణ కుమార్ సహకారంతో ఎంపీ కుంట వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో పార్థసారథి అధ్యక్షతన జన సమర్థ పోర్టల్‌పై ఫీల్డ్ లెవల్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. యన్‌పి కుంట ఎంపీడీవో పార్థసారథి, డిప్యూటి ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జనసమర్థ్ పోర్టల్‌లో ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధాన మంత్రి వివర్స్ ముద్ర యోజన, పి.యం.ఈ.జి.పి, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన, పీఎం స్వానిధి సంబంధించిన రుణాలు జనసమర్థ్ పోర్టల్‌లో సత్యసాయి జిల్లా వారు నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీర మారుతి జనసమర్థ్ పోర్టల్ పై అవగాహన కల్పించారు. ట్రాన్స్‌కో ఏఈ టియం సలీం భాష మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన జనసమర్థ్ పోర్టల్‌లో సులభంగా నమోదు చేయవచ్చన్నారు. రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లును తగ్గించుకోండి అని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ నారాయణ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం నూతన స్వయం ఉపాధి పథకాలు, సూక్ష్మ తరహా పరిశ్రమలు స్థాపించి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు కల్పించడం, సంప్రదాయ వృత్తి పని వారికి, గ్రామీణ, పట్టణాలలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కలిగించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో యన్‌పి మండలం వెలుగు ఏపీఎం వెంకటనారాయణ, వెలుగు సీసీలు, ఎన్‌పి కుంట మండలంలోని గ్రామ సచివాలయం సెక్రటరీలు, అగ్రికల్చర్, పశుసంవర్ధక, మత్స్య శాఖ కార్యదర్శిలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు

ముదిగుబ్బ, అక్టోబర్ 15, ప్రభాతవార్త



జన్మదిన వేడుకలు జరుపుతున్న బిజెపి నాయకులు

మండల కేంద్రమైన ముదిగుబ్బలో స్థానిక బిజెపి నాయకులు అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి బిజెపి నాయకులు సోము ప్రకాష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సోమల్ ప్రకాష్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం భారత దేశానికి శ్రేష్టమైన విజ్ఞాని మాత్రమే కాకుండా యువతకు మార్గదర్శకుడైన వ్యక్తి అని ఆయన జీవితం ప్రతి యువకుడికి ప్రేరణగా నిలుస్తుంది అన్నారు ఆయన కలలు కన్నట్టే దేశ యువత కలలుకని వాటిని సాకారం చేసుకోవాలని ఆయన సూచించారు ఇలాంటి మహనీయుడు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆయన జన్మదిన సేవా కార్యక్రమాలతో సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తూ ప్రతి ఒక్కరు జరుపుకోవాలని పేర్కొన్నారు. స్థానిక నాయకులు కార్యకర్తలు కలిసి పూలమాలలతో కలం చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి

అనంతపురం రూరల్,అక్టోబర్ 15 ప్రభాతవార్త

రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామానికి చెందిన మండ్లి నగేష్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



కలాం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

భారత దేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బుధవారం భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణం, రూరల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని మహాత్మాగాంధీ కూడలిలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు,తాడిపత్రి రూరల్ అధ్యక్షులు బివి శేషానందరెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, పూర్వపు మండల అధ్యక్షులు రాంబాబు, రూలర్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు శివ, సంజీవరాయుడు, జూటూరు ఓబిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు అమరవాణి, పోతుల గంగాధర్‌యాదవ్, ఈశ్వర్ రాజు, దుడ్డిగాళ్ళ ఓబులేసు (వంశీ), గుండాల రంగా, భీమలింగేశ్వర్‌రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు అమరావతి, భాను, రసూల్‌బీ, తాడిపత్రి రూరల్, పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షులు జమాల్‌వలి, అస్లాంబాష, తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనాన్ని ఢీకొన్న కంటైనర్ వాహనం

తనకల్లు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

తనకల్లు మండలం సిజి ప్రాజెక్టు వద్ద కంటైనర్ వేగంగా దూసుకు వచ్చి అక్కడ పంచర్ షాప్ వద్ద గాలి పట్టించుకుంటున్న బొలెరో వాహనాన్ని ఢీ కొట్టింది. అలాగే కంటైనర్ బొలెరో వాహనం పైన పడి వాహనం నుజ్జు నుజ్జు అవ్వగా అందులో ఇరుక్కుపోయిన దండువారిపల్లికి చెందిన రెడ్డిశేఖర్‌రెడ్డిని తనకల్లు పోలీసులు, స్థానికుల సాయంతో వందేమాతరం టీం సభ్యులు క్షేమంగా బయటికి తీసి వందేమాతరం టీం ఉచిత అంబులెన్స్‌లో తనకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సిజి ప్రాజెక్ట్ వద్ద అతి భయంకరమైన మలుపు ఉందని కావున అధికారులు స్పందించి మలుపు వద్ద ప్రమాదాలు జరగకుండా వేగ నిరోధక బోర్డులతో పాటు స్పీడ్‌బ్రేకర్లను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని సిజి ప్రాజెక్టు గ్రామస్తులు కోరుతున్నారు.



బొలెరో వాహనాన్ని ఢీకొన్న కంటైనర్

## చేతులు శుభ్రం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోండి

- జిల్లా మండల అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

అనంతపురం రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త



హ్యాండ్ వాష్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండల గ్రామాల్లో నివసించే, ప్రజలు, విద్యార్థులు, యువతి యువకులు చేతులు శుభ్రంగా ఉంచు కుని ఆరోగ్యాలను కాపాడు కోవాలని జిల్లా మండల అధికారులు తెలియజేశారు. బుధవారం ప్రపంచ చేతులు శుభ్రం చేసు కొని దినోత్స వ వేడుకలు అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామ పంచా యతీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి జిల్లా మండల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూఅక్టోబర్ 15న ప్రపంచ చేతులు కడుక్కునే దినోత్సవ వేడుకలు జరుపుకుంటారని,దీని ప్రధాన ఉద్దేశ్యం చేతుల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం. వ్యాధులను నివారించ డానికి, ముఖ్యంగా ఆహారం ద్వారా వ్యాపించే అంటువ్యాధులను తగ్గించడానికి చేతులుశుభ్రంగాకడుక్కోవడం చాలా అవసరమని ఈ దినోత్సవం గుర్తు చేస్తుంది. ప్రపంచచేతులు కడుక్కునే దినోత్సవం: ప్రతి సంవత్సరం అక్టోబర్ 15న జరుపుకుంటారని, దీనిలక్ష్యం చేతులతోవ్యాపించే వ్యాధులను నివారించడం మరియు ప్రాణాలను రక్షించడంలో చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యతను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పడం,సబ్బుతోచేతులుకడుక్కోవడం అనేది వ్యాధులను నివారించే ఒకసరళమైన, సమర్థవంతమైన మరియు చౌకైన మార్గం. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లు మరియుఇతరసూక్ష్మజీవులను తొలగించి, ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. ప్రారంభం: 2008లో, గ్లోబల్‌హ్యాండ్‌వాషింగ్ పార్ట్‌నర్‌షిప్‌అనేఅంతర్జాతీయ సంస్థల సమూహం ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. తక్కువ సమయం కాకుండా, కనీసం 20 సెకన్ల పాటు చేతులను సబ్బుతో బాగా రుద్దడం వల్ల ఎక్కువ సూక్ష్మజీవులు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎంపీడీవో దివాకర్, ఎం ఈ ఓ వెంకటస్వామి, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, పంచాయితీ కార్యదర్శి మల్లికార్జున, వీఆర్వో గోవింద నాయక్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, సచివాలయ ఉద్యోగులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సీఎం,డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



సీఎం,డి సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఎన్నో ఏళ్లుగా ఎదురు చూపులతో ఉద్యోగాలు చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం దసరా, దీపావళి కానుక ఇచ్చిందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్అన్నారు.పంచాయతీల పునర్నిర్మాణం.. పునర్ వర్గీకరణకు మంత్రి మండలి ఆమోదం తెలిపడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతపురంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శులు హీదయతుల్లా, ప్రవీణ్ బాబు, శ్రీధర్ రావు, సర్దార్ వలి లతో కలసి ఎమ్మెల్యే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకంచేశారు. అనంతరం ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ దీపావళి కానుకగా పంచాయతీలను నాలుగు గ్రేడ్‌లుగా విభజించి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిందన్నారు. పంచాయతీ ఉద్యోగులకు గత 48 ఏళ్ల నుంచి పదోన్నతులు లేని పరిస్థితి ఉండేదన్నారు. మిగతా శాఖల్లో పనిచేసే వారికి ముందుగానే పదోన్నతులు వస్తుంటాయన్నారు. పంచాయతీరాజ్‌శాఖలో అలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ సమస్యను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీసీఎం, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి వచ్చిన నేపథ్యంలో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు.పంచాయతీలను జనాభా, ఆదాయం ఆధారంగా స్పెషల్ (రూర్బన్) గ్రేడ్, గ్రేడ్ 1, గ్రేడ్ 2, గ్రేడ్ 3లుగా విభజించి పాలన అందించనుందన్నారు. ఇక పంచాయతీ కార్యదర్శిలు పంచాయతీ అభివృద్ధి అధికారులుగావ్యవహరించనున్నారు. 48ఏళ్లతరువాత పంచాయతీరాజ్ శాఖలో ప్రక్షాళనజరుగుతుండడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తోందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలను, పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కనీసం ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ఉద్యోగుల పక్షాన నిలబడుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త వేరువేరుగా ఇచ్చి స్వచ్ఛ గ్రామానికి ప్రజలు సహకరించాలి

-జడ్పీ సీఈఓ శివశంకర్




చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామపంచాయతీ లో నివసించే ప్రజలందరూ తడి పొడి చెత్త వేరువేరుగా ఇచ్చి సహకరిం చి గ్రామానికి స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని జడ్పీ సీఈఓ శివశంకర్, ఎంపీడీఓ దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు కోరారు. కందుకూరు గ్రామంలో పంచాయతీ కార్మికులు చేపడుతున్న ఇంటింటి చెత్త సేకరణ పనులను జడ్పీ సీఈఓ శివశంకర్,ఎంపీడీఓ దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు,గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున తో కలసిఉదయాన్నేవెళ్లిపరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రతి ఇంటి నుంచి పంచాయతీ కార్మికులు ప్రతిరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అందులో నిలువచేయడంజరుగుతుందన్నారు. జడ్పీసీఈఓశివశంకర్, ఎంపీడీఓ దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, కార్యదర్శిమల్లికార్జునతో కలిసి చెత్తనుంచిసంపదసృష్టించేకేంద్రాన్నిపరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

